క్లుప్తంగా

వైభవంగా స్కంధషష్టి ఉత్సవాలు


బిల్వార్చన నిర్వహిస్తున్న బ్రాహ్మణ సంఘ సభ్యులు

నగరి : పట్టణ పరిధిలోని కరకంతేశ్వర స్వామి ఆలయంలో స్కంధషష్టి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం ఉత్సవాల్లో భాగంగా వళ్లీదేవసేన సమేత సుబ్రమణ్య స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేపట్టి పుష్పాలంకరణ ఆలయ ప్రదక్షిణ చేశారు. అనంతరం భక్తుల దర్శనార్థం ఆలయ మండపం వద్ద ఉంచారు. ఆలయ ప్రదక్షిణ, అభిషేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హారతి పూజ, ఊంజల్ సేవ అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఉభయదారులకు ఆలయ మర్యాదలు చేశారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. బ్రాహ్మణ సంఘం వారు బిల్వార్చన నిర్వహించారు. ఉత్సవ ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం పర్యవేక్షించారు.

బారికేడ్ల ఏర్పాటుపై అభినందనలు


సీఐ సురేష్‌ను సన్మానిస్తున్న వైస్ ఎంపీపీ, విద్యార్థులు

నగరి : మండలంలోని తడుకుపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల సమీపంలోనే ఉన్నా జాతీయ రహదారిని దాటుకుని విద్యార్థులు స్కూళ్లు, కళాశాలలకు వెళ్లాల్సి ఉంటుంది. దీంతో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమస్యకు పరిష్కారం చూపాలని, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించుకున్నారు. దీంతో సీఐ సురేష్ ఈ ప్రాంతంలో రెండు బారికేడ్లను ఏర్పాటు చేయించారు. వేగంగా వచ్చే వాహనాలు ఈ ప్రాంతంలో నెమ్మదిగా వెళ్తున్నాయి. బారికేడ్ల ఏర్పాటుతో సమస్య పరిష్కారం కావడంపై వైస్ ఎంపీపీ కన్నియప్ప, విద్యార్థులు సీఐ సురేష్‌ను పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజా కుల్లాయప్ప పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

పుత్తూరు: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా హరినాథ్‌శెట్టి, కార్యదర్శిగా విక్రమ్, సహాయ కార్యదర్శిగా రామ్‌కుమార్, కోశాధికారులుగా కరుణాకర్, నరసింహారావును ఎన్నుకున్నారు.

డిసెంబర్‌లో శ్రీకాళహస్తిలో ఏఐటీయూసీ జిల్లా మహాసభలు

తిరుపతి కల్చరల్: శ్రీకాళహస్తిలో డిసెంబర్ 17, 18, 19 తేదీల్లో ఏఐటీయూసీ తిరుపతి జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్టు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాక్రిష్ణ తెలిపారు. స్థానిక గంధమనేని శివయ్య భవన్‌లో బుధవారం ఏఐటీయూసీ తిరుపతి నగర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాల విభజన తర్వాత తిరుపతి జిల్లాలో మొదటి సారిగా మహాసభలను శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మొదటి రోజు భారీ బహిరంగ సభ, తర్వాత ప్రతినిధుల సభ ఉంటాయని తెలిపారు. చివరి రోజు జిల్లా నూతన నాయకత్వాన్ని ఎన్నుకుంటామని తెలిపారు.

శాస్త్రోక్తంగా బాలాలయం పూజలు


పూజలు చేస్తున్న ఆలయ అధికారులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని ముత్యాలమ్మ గుడివీధిలో వెలసిన ఏడుగంగమ్మల తెట్టు శిలావిగ్రహం బాలాలయ పూజలను బుధవారం నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ.. రోడ్డు ఎత్తు పెరగడంతో శిలా విగ్రహం లోపలకు వెళ్లిందన్నారు. దీంతో బాలాలయ పూజలు నిర్వహించి పునఃనిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అంజూరు బాలసుబ్రమణ్యం, స్వర్ణమూర్తి, షణ్ముగం, శేఖర్, గణేష్, జగదీష్, కార్తికేయన్, సత్య, కొల్లూరు హరి, పత్తి మణి, ఆనంద్, రాజేంద్ర, శంకర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

బుచ్చినాయుడుకండ్రిగ: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి దివాకర్ హెచ్చరించారు. ఆయన గాజులపెళ్లూరు గ్రామంలో బుధవారం వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో ముఖ్యంగా కలుషితమైన నీటి ద్వారా, దోమల ద్వారా వ్యాధులు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే కొంత వరకు వ్యాధులను అరికట్టవచ్చన్నారు. వైద్య సిబ్బంది సూచనలు పాటిస్తే వ్యాధుల బారి నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మంచి జరిగింటేనే ఆశీర్వదించండి

- దమ్మున్న నాయకుడు సీఎం జగనన్న
- నేసనూరు పల్లె నిద్రలో పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా


నేసనూరులో సంక్షేమ బోర్డును ప్రారంభిస్తున్న మంత్రి రోజా

పుత్తూరు: మీ కుటుంబానికి మంచి జరిగింటేనే తనను ఆశీర్వదించండని అడిగే దమ్మున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, అందుకే రాష్ట్రానికి మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. బుధవారం పుత్తూరు మండలం నేసనూరు గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మంత్రి రోజా పల్లెనిద్ర చేశారు. అంతకుముందు నేసనూరు సచివాలయ పరిధిలో రాష్ట్రప్రభుత్వం గత నాలుగున్నరేళ్లలో అందించిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మంత్రి రోజా ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనపై ప్రజాతీర్పును అడిగారు. ప్రతి ఇంటా జగనన్న పాలన బాగుందని, మళ్లీ ఆయనే రావాలంటూ నినదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగనన్న రాష్ట్ర ముఖ్యమంత్రిగా సంతకం చేసిన క్షణం నుంచి రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగనన్న పని చేస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. రాష్ట్రానికి సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని, అందుకే జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మ ఒడి, వైఎస్సార్ పెన్షన్ కానుక, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేదోడు, వైఎస్సార్ బీమా, సున్నావడ్డీ వంటి సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాల లబ్ధితో ప్రతి పేదవాడి మోములో ఉన్న చిరునవ్వు శాశ్వతం కావాలంటే జగన్ మళ్లీ రావాలని తేల్చి చెప్పారు.


ప్రజాతీర్పు రసీదును లబ్ధిదారుడికి అందజేస్తున్న మంత్రి రోజా

టీడీపీవి మోసపూరిత వాగ్దానాలు..

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మోసపూరిత వాగ్దానాలను గుప్పిస్తోందని మంత్రి రోజా ఆరోపించారు. అందుకు పచ్చ మీడియా పనికట్టుకుని ప్రచారం చేస్తోందని తెలిపారు. గతంలో తాము చేసిన మంచిని చెప్పి ఓట్లు అడిగే స్థితిలో టీడీపీ లేదని, అందుకే అసత్య ప్రచారాలతో ప్రజల ముందుకు వస్తోందని ఆరోపించారు. అదే జగనన్న చేసిన అభివృద్ధిని, సంక్షేమం గురించి రాసిన బోర్డులను గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలను కోరారు. ప్రతి కుటుంబానికీ మంచి చేస్తున్న జగనన్నను మళ్లీ సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చిందేపల్లి మధుసూదనరెడ్డి, పుత్తూరు రూరల్ మండల కన్వీనర్ గోవిందస్వామిరెడ్డి, ఎంపీపీ మునివేలు, వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జయప్రకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, ఎంఎల్‌ఓ దిలీప్, సోషల్ మీడియా కన్వీనర్ సుబ్రమణ్యంరెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ శ్రీనివాసులురెడ్డి, నాయకులు మురళీయాదవ్, రాంబత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి కోసం జగన్ కావాలి


సంక్షేమ బుక్‌లెట్ అందజేస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి


నింద్ర: ఆరూరులో..

పుత్తూరు: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి? అంటే సంక్షేమం, అభివృద్ధి కోసమని ప్రతి ఒక్కరూ చెబుతున్నారని పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సోదరుడు, వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం వడమాలపేట మండలం బుట్టిరెడ్డికండ్రిగ గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రజలందరూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ సంతోషం ఇలాగే కొనసాగాలంటే ఏపీకి జగనన్న మళ్లీ సీఎం కావాల్సిందేనని పిలుపునిచ్చారు. ఇందుకు పార్టీ శ్రేణులు జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నింద్రలో..

నింద్ర: రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని, అందుకే రాష్ట్రానికి జగనన్న మరోమారు ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ దీప అన్నారు. మండలంలోని ఆరూరు గ్రామ పంచాయతీలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విజేష్, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, సర్పంచ్ కేశవులు, మండల కన్వీనర్ వేణురాజు, ఆర్‌బీకే చైర్మన్ వీరయ్య, సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో మనీషా ప్రతిభ


మనీషా(ఫైల్)

పాలసముద్రం : శ్రీసత్య సాయి సేవా ఆర్గనైజేషన్స్ వారు నిర్వహించిన ఆచార్య దేవోభవ వ్యాసరచన పోటీల్లో బలిజకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.మనీషా తృతీయ స్థాయిలో నిలిచిందని ఎంఈఓలు రాజేంద్ర ప్రసాద్, గిరిజ తెలిపారు. బుధవారం పాఠశాలలో హెచ్ఎం మనోహర్ నాయుడు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో తెలుగు మాధ్యమ విభాగంలో జరిగిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థిని మనీషా తృతీయ స్థానంతో రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

యోగాతో ఒత్తిడి దూరం

తిరుపతి సిటీ: యోగాతో ఒత్తిడిని అధిగమించవచ్చని స్విమ్స్ సీనియర్ ప్రొఫెసర్, కార్డియాలజిస్ట్ డాక్టర్ వనజాక్షమ్మ తెలిపారు. టీటీడీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం రోటరీ తిరుపతి గ్రేటర్ సిటీ, పీస్ పార్క్, స్వర్ణముఖి ఆధ్వర్యంలో మహిళల జీవనశైలి విధానంపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు ఆధునిక ప్రపంచంలో ఎక్కువ ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఒత్తిడిని అధిగమించేందుకు యోగా చేయాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. రోటరీ గ్రేటర్ సిటీ అధ్యక్షుడు, స్విమ్స్ డాక్టర్ మునస్వామి మాట్లాడుతూ మహిళలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండడమే ఆరోగ్యమన్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ భద్రమణి, వనజ మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం సంతోషంగా ఉంటుందన్నారు. రోటరీ జోనల్ గవర్నర్ విశ్వప్రకాష్ మాట్లాడుతూ రోటరీ ప్రాముఖ్యతను, సేవాభావాన్ని, బిల్ గేట్స్ ద్వారా పోలియో నిర్మూలనలో రోటరీ పాత్రను వివరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ శాంతి, బి.మహేశ్వరి, మహదేవమ్మ, లక్ష్మి, అరుణకుమారి, శిరీష, విద్యుల్లత పాల్గొన్నారు.

టీబీ వార్డు భవనానికి రూ.1.79 కోట్లు మంజూరు

తిరుపతి తుడా: రుయా ఆసుపత్రిలోని టీబీ వార్డు నూతన భవన నిర్మాణానికి రూ.1.79 కోట్లను టీటీడీ పాలకమండలి కేటాయించడం అభినందనీయమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు తెలిపారు. ఆయన బుధవారం డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రుయాలోని టీబీ వార్డు భవనం శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఈ సమస్యను రుయా అభివృద్ధి వర్కింగ్ కమిటీ చైర్మన్ బండ్ల చంద్రశేఖర్ రాయల్‌తో కలిసి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. టీటీడీ బోర్డు సమావేశంలో రూ.1.79 కోట్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. రాయలసీమ పెద్ద ఆసుపత్రిగా సేవలందిస్తున్న రుయా అభివృద్ధికి సహకరించిన టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం నాడు – నేడు కింద సుమారు రూ.450 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. రూ.23.75 కోట్లతో 50 పడకల సామర్థ్యంతో క్రిటికల్ కేర్ భవనాన్ని నిర్మిస్తున్నట్టు పేర్కొన్నారు. అలాగే అక్యూట్ కేర్ నూతన బ్లాక్‌ను రూ.26.91 కోట్లతో చేపట్టినట్టు తెలిపారు.


మాట్లాడుతున్న డాక్టర్ రవిప్రభు

మేలు చేశామని భావిస్తేనే ఆదరించండి

–డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి


సంక్షేమ పథకాల పట్టికను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి

శ్రీరంగరాజపురం : కులమతాలు, పార్టీలతో సంబంధం లేకుండా అర్హత ఆధారంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగనన్నదే అని, డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె మండలంలోని కటికపల్లి సచివాలయంలో జరిగిన రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను ఏ విధంగా బురిడీ కొట్టించారో మననం చేసుకోవాలని గుర్తుచేశారు. నాలుగున్నరేళ్లలో జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని, మీకు జరిగిన మేలును దృష్టిలో ఉంచుకుని 2024 ఎన్నికల్లో జగనన్నను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ప్రారంభించి, ప్రధాన కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి సర్పంచ్ మార్కొండయ్య, జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ మణి, తహసీల్దార్ బెన్నురాజు, ఎంపీడీఓ కృష్ణయ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యులు గురవారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..

కార్వేటినగరం: మండల పరిధిలోని ఆళత్తూరు సచివాలయంలో సర్పంచ్ పుష్పాంజలి, జేసీఎస్ కన్వీనర్ పురంధర్ ఆధ్వర్యంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు, జేసీఎస్ మండల కన్వీనర్ పురంధర్ ఆధ్వర్యంలో డిస్ప్లేలను ఆవిష్కరించి, అనంతరం సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్‌మురళి, ఈఓఆర్డీ లక్ష్మీపతి, నాయకులు సర్వేశ్వర్, చందురాజు, శ్రీనివాసులు నాయుడు, మునేంద్ర పాల్గొన్నారు.

జీడీనెల్లూరులో..

గంగాధర నెల్లూరు: మండలంలోని పెద్దకాలువ సచివాలయంలో బుధవారం సర్పంచ్ ఏకాంబరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, సర్పంచ్ ఏకాంబరం మాట్లాడుతూ పెద్దకాలువ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం రూ.24 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. అనంతరం సచివాలయంలో పార్టీ నాయకులు సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డు ఆవిష్కరించి, పార్టీ జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు, అధికారులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

పెనుమూరులో..

పెనుమూరు(కార్వేటినగరం): మండల పరిధిలోని గంగుపల్లి సచివాలయం, పెనుమూరు సచివాలయ పరిధిలో మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందిన సంక్షేమ పథకాల వివరాలను డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మనోహర్, ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ హరికృష్ణ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు రావాలంటే మళ్లీ జగనన్నే కావాలని ఎంపీపీ నాగరాణి అన్నారు. బుధవారం మండలంలోని జక్కిదొన గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. అనంతరం సంక్షేమ పథకాలకు సంబంధించి డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. జక్కిదొనలో జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు రామయ్య, బూత్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడు నారాయణరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేష్, నాయకులు లోకనాథరెడ్డి, పెద్దబ్బరెడ్డి పాల్గొన్నారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం : మండలంలోని కృష్ణజమ్మపురం సచివాలయ ఆవరణలో సర్పంచ్ భానుప్రియ, మాజీ సర్పంచ్ ఆండాలు రవి సమక్షంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం జరిగింది. సచివాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ శివప్రకాష్ రాజు, ఎంపీడీఓ విద్యావతి, మండల విస్తరణాధికారి రమేష్, నాయకులు జేసీఎస్ మండల కన్వీనర్ వేణు, సర్పంచ్ గాలి మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


ఆళత్తూరులో..


సంక్షేమ పథకాలు, డిస్ప్లే ఆవిష్కరిస్తున్న నాయకులు


గంగుపల్లి సచివాలయంలో..


వెదురుకుప్పం: జక్కిదొనలో..


సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

గ్రంథాలయాలు.. విజ్ఞాన భాండాగారాలు


ఏకాంబరకుప్పంలో నూతన గ్రంథాలయంలో పుస్తకాలు పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీదేవి


నగరి గ్రంథాలయంలో పుస్తకప్రదర్శనను పరిశీలిస్తున్న గ్రంథాలయ చైర్మన్ మధుబాల


నంబాకం పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి


పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న మధుబాల


ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోను అందిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుబాల

నగరి : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ శ్రీదేవి అన్నారు. బుధవారం పట్టణ, మండల పరిధిలో బుధవారం 56వ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని ఏకాంబరకుప్పం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రంథాలయ గదిని ఎంఈఓ శ్రీదేవి ప్రారంభించారు. గ్రంథాలయంలో విద్యార్థుల కోసం ఉంచిన పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భూపాలన్, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక గ్రంథాలయంలో వారోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను గ్రంథాలయ చైర్మన్ ఎస్.మధుబాల పరిశీలించారు. విద్యార్థులకు పుస్తకాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి గురుమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని నంబాకం ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.వనితకుమారి, పాండురంగం పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో పోటీ పరీక్షల పుస్తకాలు

పుత్తూరు: గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంటున్నాయని, వాటిని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.మధుబాల సూచించారు. బుధవారం స్థానిక లైబ్రరీలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సంబంధించిన సైన్స్, మ్యాథ్స్, విజ్ఞాన సంబంధిత పుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అలాగే భారత, భాగవత, రామాయణం వంటి పురాణాలు, దేశ నాయకుల జీవిత చరిత్రలు, దేశ చరిత్రలు, నవలలు, సాహిత్య పుస్తకాలు ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కె.మీనాకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..

కార్వేటినగరం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుబాల అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో జరుగుతున్న వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాల్లో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షల్లో రాణించాలని సూచించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలను అందించారు.

ప్రభుత్వ స్కూళ్లలోనే నాణ్యమైన విద్య


మాట్లాడుతున్న సీఎంఓ ఉదయలక్ష్మి

- సీఎంఓ ఉదయలక్ష్మి

నగరి : ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలతో కూడిన విద్య అందిస్తున్నామని సీఎంఓ ఉదయలక్ష్మి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ఏకాంబరకుప్పం, ఎం.కొత్తూరు ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాభ్యసన సామగ్రి నుంచి పౌష్టికాహారం వరకు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్నారన్నారు. పాఠశాలలు ఆధునీకరించి అన్ని సదుపాయాలను సమకూర్చడం జరిగిందన్నారు. స్నేహపూరిత, ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠాలు బోధిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే పోర్టిఫైడ్ రైస్ వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఎంఈఓ శ్రీదేవి, హెచ్ఎంలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు


చిలమత్తూరులో ఆక్రమణకు గురైన భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్ గౌరిశంకరరావు

వరదయ్యపాళెం: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ గౌరిశంకరరావు హెచ్చరించారు. మండలంలోని చిలమత్తూరు గ్రామంలో ఆక్రమణకు గురైన శ్మశానానికి వెళ్లే దారి సమస్యపై గ్రామస్తుల ఫిర్యాదు మేరకు బుధవారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. గ్రామస్తులతో కలసి ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించారు. రికార్డులు పరిశీలించి సంబంధిత భూమి ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. ఆ ప్రాంతంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని స్థానిక వీఆర్వోను ఆదేశించారు. ఆయన వెంట ఆర్ఐ వేణుగోపాల్, సర్పంచ్ కిషోర్, గ్రామస్తులు ఉన్నారు.

ముక్కంటి ఆలయానికి వెండి వస్తువులు వితరణ


వెండి వస్తువులను అందజేస్తున్న దాతలు

శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయానికి వెంకటగిరికి చెందిన శ్రీబాలాజీ షాపింగ్ మాల్ అధినేత బాలాజీ, బాలకృష్ణ, వెంకటేష్ రూ.52 వేలు విలువ చేసే వెండి వస్తువులను వితరణగా అందజేశారు. వీటిని పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు.

ఇద్దరు మహిళలు అదృశ్యం

చిత్తూరు అర్బన్: నగరంలో ఇద్దరు మహిళల అదృశ్యంపై బుధవారం కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ ఎస్ఐ భారతి తెలిపారు. నగరానికి చెందిన యామిని(20) డిగ్రీ చదువుతోంది. ఈమె అన్నతో కలిసి బజారువీధిలో షాపింగ్‌కు వచ్చింది. షాపులో వస్తువు కొనుగోలు చేస్తున్న సమయంలో యామిని అదృశ్యమైంది. రాజస్థాన్‌కు చెందిన నేతాజీ సింగ్‌కు ఓ షూమార్ట్‌లో పనిచేస్తున్నాడు. ఈయనకు ఆరు నెలల క్రితం కాంచన్‌బెన్(19)తో వివాహమైంది. సుందరయ్యవీధిలో కాపురముంటున్నారు. అయితే ఈనెల 13వ తేదీ ఇంట్లో నుంచి కనిపించకుండా పోయింది. ఈ రెండు సంఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.